ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 25.08.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారతదేశంలో డిజిటల్ చెల్లింపుల స్వరూపం మర్చివేసిన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) పదేళ్లు పూర్తి చేసుకుంది.
2. ఓబీసీ క్రీమీ-లేయర్ ప్రమాణాలపై కేంద్రం దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించడానికి ఒక ప్రత్యేక బెంచ్‌ను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది.
3. వ్యవసాయ విద్యా బోధనలో కృత్రిమ మేధస్సును జోడించడం ప్రస్తుత తరుణంలో ఎంతైనా అవసరమని వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివ్ రాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు.
4. కొలంబో టెస్టు మూడో రోజు ఆట వర్షం కారణంగా ఆ యిపొయే సమయానికి శ్రీ లంక తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 265 పరుగులు చేసింది.

**REV. EVE. UPI-TEN YEARS:**

భారతదేశంలో డిజిటల్ చెల్లింపుల స్వరూపం మర్చివేసిన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) పదేళ్లు పూర్తి చేసుకుంది. యూపీఐ సాధించిన అపూర్వమైన స్థాయి విశ్వసనీయత ప్రపంచవ్యాప్త గుర్తింపును సంపాదించిపెట్టాయి, ప్రస్తుతం ఈ సిస్టమ్ పన్నెండు దేశాలలో కార్యకలాపాలు సాగిస్తోంది. ఇది ఇంటర్‌ఆపరబుల్, రియల్ టైమ్ పేమెంట్స్ ప్లాట్‌ఫారమ్‌ను అందిస్తూ భారతదేశం యొక్క డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో అత్యంత విజయవంతమైన స్థంభాలలో ఒకటిగా అవతరించింది. యూపీఐ లావాదేవీల పరిమాణం దాదాపు 13 వేల రెట్లు పెరిగింది. 2016-17లో కేవలం 1.78 కోట్ల లావాదేవీలుగా ఉన్న వార్షిక

లావాదేవీల పరిమాణం 2025-26 నాటికి 24 వేల 162 కోట్లకు పైగా లావాదేవీలకు పెరిగిందని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. అదే కాలంలో లావాదేవీల విలువ కూడా 7 వేల కోట్ల రూపాయల నుండి దాదాపు 314 లక్షల కోట్లకూ పైగా భారీగా పెరిగింది. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ దశాబ్దాల విజయాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రశంసించారు. సోషల్ మీడియా పోస్ట్‌లో, భారత్ డిజిటల్ చెల్లింపుల ప్రయాణంలో యూపీఐని ప్రధాన మలుపుగా ప్రధానమంత్రి అభివర్ణించారు. తమ యూపీఐ అనుభవాలను పంచుకోవాలని దేశ ప్రజలను కోరుతూ, యూపీఐ అపారమైన పరిధి ప్రతి భారతీయుడు గర్వించదగిన విషయమని మోదీ పేర్కొన్నారు. డిజిటల్ అంతరాన్ని తగ్గించడం, ఆర్థిక చేరికను ముందుకు తీసుకెళ్లడం డిజిటల్ ఆర్థిక సేవల ప్రాప్యతను విస్తరించడం ద్వారా, యూపీఐ దేశవ్యాప్తంగా వ్యక్తులకు సమాజాలకు సాధికారత కల్పించిందని, అదే సమయంలో విస్తృత ఆధారిత ఆర్థిక భాగస్వామ్యాన్ని నడిపించిందని ఆకాశవాణి విలేకరి తెలియజేస్తున్నారు. యూపీఐ భారతదేశం డిజిటల్ చెల్లింపుల పర్యావరణ వ్యవస్థకు వెన్నెముకగా ఆర్థిక చేరికకు కీలకమైన డ్రైవర్‌గా ఉద్భవించింది. కేవలం ఒక దశాబ్దంలో, యూపీఐ దేశంలో డిజిటల్ చెల్లింపుల స్థాయిని మార్చింది. లావాదేవీలను వేగవంతం, సరళతరం మరింత సులభంగా అందుబాటులోకి తెచ్చింది. ప్రస్తుతం ఫ్రాన్స్, సింగపూర్, యూఏఈ, శ్రీలంక, భూటాన్, మారిషస్‌లతో సహా 11 దేశాలలో యూపీఐ అందుబాటులో ఉంది. ఈనాడు, ప్రపంచ వ్యాప్తంగా ప్రతి రెండు రియల్ టైమ్ డిజిటల్ చెల్లింపు లావాదేవీలలో ఒకటి భారతదేశంలోనే జరుగుతోంది. 2025 నాటికి, ప్రపంచంలోని రియల్ టైమ్ పేమెంట్ లావాదేవీల పరిమాణంలో యూపీఐ దాదాపు 49 శాతంగా నిలిచింది.

NSD

**AJIT DOVAL**

చైనా సరిహద్దు సమస్య ఇరు దేశాల మధ్య సంబంధాల మెరుగుదలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్, బీజింగ్‌లో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో ఈరోజు ప్రత్యేక ప్రతినిధి స్థాయి చర్చలు జరిపారు. మూడు వేల నాలుగు వందల కిలో మీటర్లకు పైగా విస్తరించి ఉన్న భారత్-చైనా సరిహద్దు వివాదాన్ని సమగ్రంగా పరిష్కరించడానికి 2003లో

ఏర్పాటు చేసిన సరిహద్దు చర్చల యంత్రాంగం కోసం అజిత్ దోభాల్, వాంగ్ ఇద్దరూ నియమిత ప్రత్యేక ప్రతినిధులుగా ఉన్నారు. చర్చలకు ముందు, నిన్న రెండు రోజుల పర్యటన నిమిత్తం బీజింగ్ చేరుకున్న దోభాల్, చైనా ఉపాధ్యక్షుడు హాంగ్ ఝాంగ్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.

NSD

**DR S JAISHANKAR**

మన విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ నిన్న రాత్రి మాస్కోలో రష్యా విదేశాంగ మంత్రి సెర్గే లావ్‌రోవ్‌తో విస్తృతంగా చర్చలు జరిపారు. ద్వైపాక్షిక సహకారం  బహుపాక్షిక అంశాలపై చర్చించినట్లు సోషల్ మీడియా పోస్ట్‌లో డాక్టర్ జైశంకర్ తెలిపారు. ఉక్రెయిన్, ఇరాన్ ఆఫ్ఘనిస్తాన్‌లకు సంబంధించిన ప్రస్తుత పరిస్థితిపై కూడా ఇద్దరు విదేశాంగ మంత్రులు చర్చించినట్లు ప్రభుత్వ ఆధ్వర్యంలోని టాస్ వార్తా సంస్థ వెల్లడించింది. అంతకుముందు, డాక్టర్ జైశంకర్ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

NSD

**GYANESH KUMAR**

భూత్ లెవెల్ ఆఫీసర్లు (BLOలు) భారతదేశ ప్రజాస్వామ్యానికి పునాది అని ప్రధాన ఎన్నికల కమిషనర్ గ్యానేష్ కుమార్ అన్నారు. ఉత్తరప్రదేశ్‌లో రెండు రోజుల పర్యటనలో ఉన్న ప్రధాన ఎన్నికల కమిషనర్, నేడు లక్నోలో సుమారు 500 మంది భూత్ లెవెల్ ఆఫీసర్లతో జరిగిన ఒక పరస్పర చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్నికల ప్రక్రియను మరింత ప్రభావవంతంగా, పారదర్శకంగా, సులభంగా అందుబాటులో ఉండేలా  పౌరులు కేంద్రీకృతంగా తీర్చిదిద్దడంపై ఈ కార్యక్రమం ప్రధానంగా దృష్టి సారించింది.

NSD

**SC-CENTRE CREAMY LAYER:**

ఓబీసీ క్రీమీ-లేయర్ ప్రమాణాలపై కేంద్రం దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించడానికి ఒక ప్రత్యేక ధర్మాసనాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించేందుకు సుప్రీంకోర్టు  అంగీకరించింది.

సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ 2025 అభ్యర్థుల కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన మార్చి 11 నాటి తీర్పు ఏ విధంగా వర్తిస్తుందనే దానిపై కేంద్రం స్పష్టత కోరుతోంది. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సిఫారసు చేసిన 958 మంది అభ్యర్థులకు సర్వీసు కేటాయింపు ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వానికి అనుమతినిచ్చే ఆదేశాలు కోరాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ కోరింది. మార్చి 11 నాటి తీర్పునకు ముందు అమల్లో ఉన్న ఓబీసీ క్రీమీ-లేయర్ ప్రమాణాల ఆధారంగానే ఈ కేటాయింపులు జరగాలని DoPT కోరుతోంది. కేంద్రం తరఫున హాజరైన సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, ప్రభుత్వ ప్రధాన న్యాయమూర్తి సూర్య కాంత్ నేతృత్వంలోని, జస్టిస్ జాయ్‌మల్య బాగ్చి జస్టిస్ వి. మోహనాలతో కూడిన బెంచ్ ఎదుట వాదనలు వినిపించింది. ఇప్పటికే పరిష్కారమైన ఒక విషయంలో అత్యవసర ఆదేశాలు కోరుతూ DoPT ఒక విడి దరఖాస్తును దాఖలు చేసిందని తెలిపారు. ఈ వ్యవహారాన్ని జస్టిస్ పి.ఎస్. నరసింహ నేతృత్వంలోని బెంచ్ ముందు లిస్ట్ చేయాల్సి ఉంటుందని సోలిసిటర్ జనరల్ చెప్పారు.

NSD

**SHIVRAJ – AGRI:**

వ్యవసాయ డిగ్రీ కోర్సులు అభ్యసించే యువ విద్యార్థులకు శిక్షణ ఇవ్వాల్సిన ప్రాముఖ్యతను ఈరోజు వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు. న్యూఢిల్లీలో నేడు జరిగిన ఐసీఏఆర్ సంస్థల వైస్ ఛాన్సలర్లు డైరెక్టర్ల సదస్సును ప్రారంభించారు. వ్యవసాయ విద్యా బోధనా విధానంలో కృత్రిమ మేధస్సును జోడించడం ప్రస్తుత తరుణంలో ఎంతైనా అవసరమని మంత్రి అన్నారు. వ్యవసాయ విద్య గురించి ప్రస్తావిస్తూ, అటువంటి విద్యను కేవలం తరగతి గదిలో కూర్చోబెట్టి నేర్పలేమని, అది పొలాల్లో రైతుల మధ్య ఉండాలని శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు.

బైట్ ... శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర మంత్రి

ప్రస్తుత కాలపు పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా నిత్యం అప్‌డేట్‌గా ఉండేందుకు యూనివర్సిటీలు తమ బోధనా విధానంలో ఏఐ ఆధారిత సాధనాలను చేర్చుకోవాలని వ్యవసాయ మంత్రి సూచించారు. విద్యార్థుల నుండి అత్యుత్తమ ఫలితాలను రాబట్టుకోవడానికి వైస్ ఛాన్సలర్లు వారితో అనధికారిక సంబంధాలను ఏర్పరచుకోవాలని వ్యవసాయ మంత్రి విజ్ఞప్తి చేశారు.

NSD

**DDWS-GRAM SAMVAD:**

గ్రామీణ తాగునీటి వ్యవస్థల నిర్వహణ పర్యవేక్షణపై గ్రామ పంచాయతీ ప్రతినిధులు స్థానిక సంఘాలతో ప్రత్యక్ష సంభాషణకు వేదికను కల్పిస్తూ, తాగునీటి పారిశుద్ధ్య శాఖ ఈరోజు మల్టీలింగ్వల్ సుజల్ గ్రామ్ సంవాద్ 10వ సంచికను వర్చువల్ విధానంలో నిర్వహించింది. ఈ సంభాషణకు అధ్యక్షత వహించిన శాఖ కార్యదర్శి అశోక్ కె.కె. మీనా, గ్రామీణ నీటి సరఫరాలో క్షేత్రస్థాయి అనుభవాలు, ఎదురవుతున్న సవాళ్లు పరిష్కారాల నుండి నేర్చుకోవాల్సిన ప్రాముఖ్యతను చెప్పారు. క్రమబద్ధమైన నీటి సరఫరా, నీటి నాణ్యత, సమాజంలో అవగాహన, ఫిర్యాదుల పరిష్కారం, ఆర్థిక నిర్వహణ, నీటి వనరుల పరిరక్షణ గ్రేవాటర్ నిర్వహణ దిశగా గ్రామ పంచాయతీలు చేస్తున్న ప్రయత్నాలను ఆయన కొనియాడారు.

NSD

**DAY IMD- WEATHER:**

తూర్పు ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ ఛత్తీస్‌గఢ్‌లలోని కొన్ని ప్రాంతాలలో నేడు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఐఎండీ ప్రకారం, బీహార్ ఉత్తరప్రదేశ్‌లలో రాబోయే మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేయబడింది. ఆకాశవాణి వార్తలతో మాట్లాడిన సీనియర్ ఐఎండీ శాస్త్రవేత్త అఖిల్ శ్రీవాస్తవ ఆకాశవాణికి తెలియజేశారు.

NSD

**REV. EVE CRICKET- IND VS SL:**

కొలంబో టెస్టు మూడో రోజు ఆట ముగిసే సమయానికి, శ్రీలాంక జట్టు భారత్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో తమ తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 265 పరుగులు చేసింది; వర్షం కారణంగా మూడో రోజు ఆట ముందస్తుగా ముగిసింది. భారత్ తొలి ఇన్నింగ్స్ స్కోరు కంటే శ్రీలంక ప్రస్తుతం 238 పరుగులు వెనుకబడి ఉంది.

NSD

**REV. EVE. UPI-TEN YEARS:**

The Unified Payments Interface (UPI), which was launched on this day in 2016, has completed ten years of transforming digital payments in India. The unprecedented scale and reliability achieved by UPI have earned global recognition, with the system now operational across eleven countries. It has emerged as one of the most successful pillars of India’s Digital Public Infrastructure, providing an inter-operable, real-time payments platform. The UPI has surged almost 13,000-fold in transaction volume. Finance Ministry said that the annual transaction volume increased from just 1.78 crore transactions in 2016-17 to over 24,162 crore transactions in 2025-26. The transaction value also rose sharply from 7,000 crore rupees to nearly 314 lakh crore rupees during the same time period. Prime Minister Narendra Modi has hailed the decade-long success of Unified Payments Interface. In a social media post, the Prime Minister described UPI as a major turning point in India’s digital payments journey. Calling upon the countrymen to share their UPI experiences, he stated that the sheer scale and reach of UPI are something every Indian must be proud of. Our correspondent reports that by bridging the digital divide, advancing financial inclusion, and expanding access to digital financial services, UPI has empowered individuals and communities across the country while driving broad-based economic participation. UPI has emerged as the backbone of India’s digital payments ecosystem and a critical driver of financial inclusion. In just a decade, UPI has transformed the scale of digital payments in the country - making transactions faster,

simpler and more accessible. The unprecedented scale and reliability achieved by UPI have also received global recognition. UPI is now operational across eleven countries, including France, Singapore, UAE, Sri Lanka, Bhutan and Mauritius. Today, one out of every two real-time digital payment transactions globally happens in India. As of 2025, UPI accounts for nearly 49 per cent of the world's real-time payment transaction volume.

<><>

National Security Advisor Ajit Doval today held Special Representatives talks with Chinese Foreign Minister Wang Yi in Beijing on the India-China boundary issue and improvement of relations between the two countries. Both Doval and Wang are the designated Special Representatives for the boundary talks mechanism, which was established in 2003 to comprehensively address the dispute of the India-China border spanning over three thousand four hundred kilometers. Prior to the talks, Mr Doval, who reached Beijing on a two-day visit yesterday, called on Chinese Vice President Han Zhang.

<><>

External Affairs Minister Dr S Jaishankar held wide-ranging talks with his Russian counterpart Sergey Lavrov in Moscow last night. In a social media post, Dr. Jaishankar said, they discussed bilateral cooperation and multilateral issues. The state-run TASS news agency said, the current situation surrounding Ukraine, Iran, and Afghanistan was also discussed by the two foreign ministers. Earlier, Dr. Jaishankar called on Russian President Vladimir Putin, as the two sides discussed economic ties, focussing on key areas such as trade, energy, fertilisers and nuclear cooperation.

**SC-CENTRE CREAMY LAYER:** The Supreme Court today agreed to consider setting up a special bench to hear the Centre's plea on OBC creamy-layer criteria. The Centre is seeking clarification on the applicability of the March 11 judgment of the Apex Court for candidates of the Civil Services Examination 2025. The Department of Personnel and Training, DoPT, has sought directions allowing the government to proceed with service allocation for the 958 candidates recommended by the Union Public Service Commission. The DoPT wants the allocation to be based on the

OBC creamy-layer criteria applied before the March 11 verdict. Solicitor General Tushar Mehta, appearing for the Centre, told a bench headed by Chief Justice Surya Kant, along with Justices Joymalya Bagchi and V. Mohana, that the DoPT had filed a miscellaneous application in a disposed-of matter seeking urgent directions. He said the matter needed to be listed before a bench headed by Justice P. S. Narasimha.

**SHIVRAJ – AGRI:**

Agriculture and Farmers' Welfare Minister Shivraj Singh Chouhan has stressed on the importance of training young students with agriculture degree programs. Inaugurating a Conference of Vice Chancellors and Director of ICAR Institutes in New Delhi today, Mr Chauhan said, it is the need of the hour that AI be inculcated in the agricultural education pedagogy. Talking about agri education, the Minister said, such education can not be taught in a classroom rather it should be in farms, amongst other farmers. He insisted Universities to transform their pedagogy by including AI based tools to stay updated with the burgeoning needs of the hour. He appealed Vice Chancellors to make informal relationship with their students so that they can get the best out of them.

**GYANESH KUMAR**

Chief Election Commissioner Gyanesh Kumar has said, Booth Level Officers are the foundation of India’s democracy. The Chief Election Commissioner, who is on a two day visit to Uttar Pradesh, attended an interaction programme with around 500 Booth Level Officers in Lucknow today. The programme focused on making the electoral process more effective, transparent, accessible and citizen-centric.

**DDWS-GRAM SAMVAD:**

The Department of Drinking Water and Sanitation today organised the 10th edition of the multilingual Sujal Gram Samvad virtually, providing a platform for direct interaction with Gram Panchayat representatives and local communities on operation and maintenance of rural drinking water systems. Chairing the interaction, Secretary of the Department, Ashok K.K. Meena emphasised the importance of learning from grassroots experiences,

challenges and solutions in rural water supply. He highlighted the efforts being undertaken by Gram Panchayats towards regular water supply, water quality, community awareness, grievance redressal, financial management, source protection and greywater management. Highlighting the importance of community ownership and Jan Bhagidari, the Secretary urged Gram Panchayats to take greater responsibility for the operation and maintenance of rural water supply systems.

**DAY IMD- WEATHER:**

The India Meteorological Department (IMD) has issued an orange alert for isolated heavy to heavy rainfall over Eastern Uttar Pradesh, Madhya Pradesh and Chhattisgarh during the day. According to IMD, Bihar and Uttar Pradesh is expected to experience heavy rainfall during the next three days.Talking to Akashvani News, Senior IMD Scientist Akhil Srivastava said that subdued rainfall activity will continue over the peninsular part of the country during the next three days. **Byte- Akhil Srivastava** Meanwhile, IMD predicted moderate rainfall at many places across Delhi during the day.

**REV. EVE CRICKET- IND VS SL:**

In Men's Cricket, hosts Sri Lanka were 265 for eight against India in their first innings as rain forced early stumps on day three of the Colombo Test. Sri Lanka are trailing by 238 runs. Sonal Dinusha on 85 and Lahiru Kumara on 8 were at the crease. For India, Prasidh Krishna and Manav Suthar have bagged three wickets each while Mohammed Siraj and Ravindra Jadeja got one wicket each. Earlier, visitors declared their first innings at 503 powered by Dhruv Jurel and Devdutt Padikkal's centuries. India are currently leading the two match series 1-nil. India need to win this match to move into fourth place in the race for the 2025-27 World Test Championship final. Australia are at the top, followed by South Africa and New Zealand